APTEL /25/A2478

క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 42 గుంటూరు, బుధవారం 22- 10 - 2025 పేజిలు : 4 వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

వ్యాపారాలు లేని పేర్ని నానికి ఇన్ని వేల కోట్లు ఎలా?

మచిలీపట్నం (కృష్ణాజిల్లా) **21 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని పై మంత్రి కొల్లు రవీంద్ర ఫైరయ్యారు. 'పేర్ని నానీ.. రెడ్ లైన్ దాటేశావ్... ఇక వదిలిపెట్టం. బందరు అభివృద్ధి చూసి ఓర్వలేక వ్యక్తిగత విమర్శలు చేస్తున్నావు. నాడు ఆర్యవైశ్యులను వేధించి.. నేడు

2 లో

ఏపీకి గూగుల్..

తమిళనాడులో రచ్చపై స్పందించిన మంత్రి లోకేష్..

అమరావతి, 21 క్రైమ్ కౌంటర్ న్యూస్ : గూగుల్ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. గూగుల్ కంపెనీ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతోంది. కొద్దిరోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ మాట్లాడుతూ వైజాగ్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వైజాగ్‌ను అద్భుతమైన నగరం అంటూ ప్రశంసలు కురిపించారు. అయితే, ఏపీలో గూగుల్ కంపెనీ డేటా సెంటర్ ఏర్పాటు చేయటంపై తమిళనాడులో రచ్చ మొదలైంది.

అధికార డీఎంకే, ప్రతిపక్ష ఏఐఏడీఎంకేల మధ్య రచ్చ జరుగుతోంది. రెండు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. సుందర్ పిచాయ్

తమిళ వ్యక్తి అయినప్పటికీ గూగుల్ పెట్టుబడులను ఏపీలో పెడుతున్నాడని, స్టాలిన్ సర్కార్ పెట్టుబడులు తేలేకపోయిందని ఏఐఏడీఎమ్‌కే విమర్శలు చేస్తోంది. తమిళనాడులో జరుగుతున్న ఈ రచ్చపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ వీడియోను షేర్ చేశారు.ఆ వీడియోలో ఏఐఏడీఎంకే నాయకుడు మాట్లాడుతూ.. 'గూగుల్ కంపెనీ ఆంధ్రాలో పెట్టుబడులు పెడుతోంది. ఆ గూగుల్ కంపెనీ సీఈఓ సుందర్ పిచాయ్ మన మధురైకి చెందిన వాడు. ప్రభుత్వం గూగుల్‌కు అవకాశం ఇచ్చి ఉంటే మన రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వచ్చేవి' అని అన్నారు. దీనిపై అధికార పార్టీ నాయకుడు స్పందిస్తూ..'జయ లలిత నిర్లక్ష్యం కారణంగానే చాలా కంపెనీలు ఆంధ్రాకు వెళ్లిపోయాయి' అని అన్నారు. డీఎంకే, ఏఐఏడీఎంకే నాయకుల కామెంట్లపై నారా లోకేష్ స్పందిస్తూ.. ' సుందర్ పిచాయ్ ఏపీని కాదు.. భారత్‌ను పెట్టుబడుల కేంద్రంగా ఎంచుకున్నారు' అని స్పష్టం చేశారు.

ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా జి. ఈశ్వరయ్య

ఇంటర్నెట్ డెస్క్: 21 క్రైమ్ కౌంటర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లోని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా(సీపీఐ)లో ముఖ్యమైన మార్పు జరిగింది. ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రామకృష్ణ స్థానం లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఇక ఈశ్వరయ్య వ్యవహరిస్తారు. గత 11 సంవత్సరాలుగా ఈ పదవిని నిర్వహిస్తున్న కె. రామకృష్ణ స్థానంలో ఈశ్వరయ్య బాధ్యతలు చేపట్టనున్నారు. %ూ×ూళీ, ూ×ళీ%, రైతు సంఘం నాయకుడిగా పనిచేసిన ఈశ్వరయ్య.. పలు ప్రజా సమస్యలపై పోరాడి ఇప్పుడు ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి స్థాయికి వచ్చారు.

ఇలా ఉండగా, విజయవాడలో నేడు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అనంతరం

2 లో

ప్రతిష్టాత్మకంగా పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్..

యూఏఈలో పర్యటించనున్న ముఖ్యమంత్రి

అమరావతి, 21 క్రైమ్ కౌంటర్ న్యూస్ : రేపటి నుంచి 3 రోజుల పాటు యూఏఈలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం యూఏఈలో ముఖ్యమంత్రి బృందం పర్యటన చేపట్టనుంది. వచ్చే నెల 14-15వ తేదీల్లో విశాఖలో జరగనున్న పార్టనర్షిప్ సమ్మిట్‌కు వివిధ సంస్థల ప్రతినిధులను చంద్రబాబు ఆహ్వానించనున్నారు. మూడు రోజుల పర్యటన కోసం రేపు ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి సీఎం చంద్రబాబు దుబాయ్ వెళ్లనున్నారు.వన్ టు వన్ మీటింగ్3 రోజుల్లో వివిధ అంతర్జాతీయ సంస్థల యాజమాన్యాలు, ప్రతినిధులతో వన్ టు వన్ మీటింగులకు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. పారిశ్రామికవేత్తలతో పాటు యూఏఈకి చెందిన ప్రభుత్వ ప్రతినిధులతోనూ భేటీ కానున్నారు. రేపు దుబాయ్‌లో సిఐఐ రోడ్ షో కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొనున్నారు. దుబాయ్‌లో మూడవ రోజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొనున్నారు.తొలి రోజు పర్యటనలో.. తొలి రోజు పర్యటనలో భాగంగా 22వ తేదీ ఐదు కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ కానున్నారు. శోభా గ్రూప్, షరాఫ్ డీజీ, ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, లూధా గ్రూప్, దుబాయ్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థలకు చెందిన ప్రతినిధులతో రేపు సీఎం చంద్రబాబు సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. ఇండస్ట్రీయల్, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్, వేర్ హౌసింగ్ సదుపాయాలు, పోర్టులు-షిప్ మేనేజ్మెంట్ వంటి రంగాల్లో పెట్టుబడులపై ఆయా సంస్థల ప్రతిని ధులతో చంద్రబాబు చర్చించ నున్నారు. అంతే కాకుండా, పర్యటనలో ముఖ్య మంత్రి చంద్రబాబు బృందం పలు ప్రాం తాలను సందర్శించనుంది.ప్రతిష్టాత్మకంగా విశాఖ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ చంద్ర బాబుతో పాటు దుబాయ్ పర్యట నలో మంత్రులు టిజి భరత్, బిసి జనార్ధ న్ రెడ్డి, సీఎం సెక్రటరీ కార్తికేయ మిశ్రా, ఇండస్ట్రీస్ సెక్రటరీ యువరాజ్, ఏపీ ఇడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రి రెడ్డి పాల్గొననున్నారు. నవంబర్‌లో నిర్వ హించే విశాఖ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం.. పారిశ్రామిక వేత్తలను ఆక ట్టుకునేందుకు ఇప్పటికే సింగపూర్, ఆస్ట్రే లియా వంటి దేశాల్లో సీఎం చంద్ర బా బు, నారా లోకేష్ రోడ్ షోలు నిర్వ హిం చారు.

కోనసీమ పేలుడు ఘటన..

మృతుల కుటుంబాలకు 15 లక్షల పరిహారం

అమరావతి, 21 క్రైమ్ కౌంటర్ న్యూస్ : అంబేద్కర్ కోనసీమ జిల్లా పేలుడు ఘటనలో మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున పరిహారం అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. సచివాలయంలో సీఎం చంద్రబాబుతో భేటీ అయిన హోం మంత్రి అనిత, అధికారులు సురేష్, ఆకే రవికృష్ణ బాణసంచా పేలుడు ఘటనకు సంబంధించిన నివేదికను సీఎంకు అందించారు.ఒకే షెడ్డులో ఒకే చోట 14 మంది కార్మికులు మెటీరియల్ మాన్యుఫాక్చరింగ్ చేశారని, హార్డ్ మెటీరియల్ వాడటం వల్లే స్పార్క్ వచ్చి, మాన్యుఫాక్చరింగ్ జరుగుతున్న ప్రాంతంపై పడిందని నివేదికలో అధికారులు పేర్కొన్నారు. ఏ మాత్రం నిబంధనలు పాటించలేదని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నివేదికను పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, లైసెన్సు ఇచ్చే ముందు

నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనేది అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలని సూచించారు. తయారీ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.

ఎక్స్ ప్లోజివ్ మెటీరియల్ పై నియంత్రణ కోసం ఇక నుంచి ఆన్ లైన్ ద్వారానే కొనుగోళ్లు జరిగేలా చూడాలన్న ముఖ్యమంత్రి బాణసంచా కోసం ఉపయోగించే పదార్థాల కొనుగోళ్లు, తయారీపై పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం లేని తయారీ కేంద్రాలను, ఆథరైజేషన్ లేని వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దని సీఎం పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పీడీ యాక్ట్ కేసులు పెట్టి కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలు జారీ చేశారు. బాణసంచా తయారీ కేంద్రాలన్నీ నిబంధనల ప్రకారమే ఉండాలన్నారు. అలాగే, పనిచేసే వారికి వ్యక్తిగత బీమా ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

భీమవరం డీఎస్పీపై పవన్ సీరియస్..

అమరావతి, 21 క్రైమ్ కౌంటర్ న్యూస్ : భీమవరం డీఎస్పీ జయసూర్య వ్యవహారాలపై పశ్చిమ గోదావరి ఎస్పీతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్చించారు. డీఎస్పీ జయసూర్యపై పవన్ కళ్యాణ్‌కు తరచూ ఫిర్యాదులు వెళ్లాయి. పేకాట శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాలలో జయసూర్య జోక్యం చేసుకొంటున్నారని, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేరు వాడుతున్నట్లు పవన్‌కు ఫిర్యాదులు వచ్చాయి. ఈ అంశంపై వెంటనే చర్యలు ఉపక్రమించారు పవన్. పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో దీనిపై ఫోన్‌లో చర్చించారు. డీఎస్పీకి సంబంధించిన వ్యవహారంపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డీఎస్పీ జయసూర్యపై వచ్చిన ఫిర్యాదుల విషయాన్ని ప్రస్తావించి అతడి వ్యవహారశైలిపై నివేదిక పంపించాలని ఎస్పీకి పవన్ ఆదేశాలు జారీ చేశారు. అసాంఘిక వ్యవహారాలకు డీఎస్పీ స్థాయి అధికారి అండగా ఉండటాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు. పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలని

ఎస్పీకి ఉపముఖ్యమంత్రి సూచించారు. ఇలాంటి వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. ప్రజలందరినీ సమదృష్టితో చూసి శాంతి భద్రతలను వరిరక్షించాలని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీకి పవన్ కళ్యాణ్ ఫోన్‌లో ఆదేశాలు జారీ చేశారు.

ఏం జరిగినా పవన్‌కు అంటగట్టే ప్రయత్నం:

గుంటూరు, 21 క్రైమ్ కౌంటర్ న్యూస్ : నెల్లూరు జిల్లా కందుకూరు నియోజ కవర్గంలో తిరుమలశెట్టి లక్ష్మ య్యనాయుడు హత్య ఘటనను ఎవరైనా ఖండించాల్సిందే అని జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. మంగ ళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆ ఘటనకు బాధ్యులైన వారిని ఎవరినీ వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న వారికి జనసేన పార్టీ అండగా ఉ ంటుందని భరోసా ఇచ్చారు. ఏం జరిగినా దానిని జనసేన పార్టీకి, అధినేత పవన్ కళ్యాణ్‌కు అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక సిద్ధాం తానికి కట్టుబడి పనిచేసే పార్టీ జనసేన అని స్పష్టం చేశారు.రాజకీయ లబ్ధి కోసం కులాలకు అంట గట్టడం సరైన విధానం కాదన్నారు. పవ న్ కళ్యాణ్ స్పందించిన ఎన్నో ఘటనల్లో బాధితులకు న్యాయం జరిగిందని గుర్తుచేశారు. చనిపోయిన వ్యక్తి గురించి తాము మాట్లాడటం లేదన్నారు. చంపిన వ్యక్తిని నిలువునా ఉరితీయాలనే నినా దంతో అక్కడికి వెళదామని.. వైసీపీ నాయ కులు వస్తారా అని సవాల్ విసిరారు. పలక రింపులను కూడా వైసీపీ నాయకులు రాజ కీయం చేస్తున్నారని గాదె వెంకటేశ్వరరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

పవన్ కళ్యాణ్ జోలికి వస్తే..: ఎమ్మెల్యే బల రామకృష్ణ కందుకూరులో జరిగిన హత్యను వైసీపీ రాజకీయం చేసి కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతోందని జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మండిపడ్డారు. హత్యను పవన్ కళ్యాణ్‌కు, జనసేనకు ఆపాదిం చటం సిగ్గుచేటన్నారు. కుటుంబంలో ఆర్థికపరమైన లావాదేవీల వల్ల హత్య జరిగి నట్టు కుటుంబ సభ్యులే చెబు తున్నారని తెలిపారు. వైసీపీ పాలనలో నేతలు ఎవ రినైనా పరామర్శించారా అని ప్రశ్నించారు. జగన్ తాడేపల్లి ప్యాలెస్ నుంచి ప్రజ లను పరామర్శించిటానికి ఎప్పుడైనా బయ టకు వచ్చారా అని నిలదీ శారు. కాపు కార్పో రేషన్ చైర్మన్‌గా పనిచే సిన జక్కంపూడి రాజా, జలవనరుల శాఖ మంత్రిగా పనిచే సిన అంబటి రాంబా బులు కాపులను ఏమై నా ఉద్దరించారా అంటూ ఫైర్ అయ్యారు. కాపు వీరమ హిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జక్కం పూడి రాజా ఆత్మ విమర్శలు చేసుకో

వాలన్నారు. దళిత డ్రైవర్‌ను హత్య చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబును జక్కం పూడి కుటుంబం భుజాలుపై మోశారని మండి పడ్డారు. దళితుడ్ని హత్య చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబుపై ఆ పార్టీ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నిం చారు. పవన్ కళ్యాణ్ జోలికి వస్తే జనసేన నేతలు, వీరమహిళలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కాపు, కమ్మ సామాజిక వర్గాల మధ్య ఎక్కడా విబేధా లు లేవని ఎమ్మెల్యే బత్తుల బలరా మకృష్ణ స్పష్టం చేశారు.

త్వరలో పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్

శ్రీకాకుళం, 21 క్రైమ్ కౌంటర్ న్యూస్ : పోలీస్ అమరవీరుల దినోత్సవం నందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. చాలా సమస్యలు ఉ న్నాయని.. అయినా ఉద్యోగులకు అండగా ఉంటున్నామన్నారు. అందరు ఉద్యోగులకు డీఏ ఇచ్చామని తెలిపారు. పోలీస్ రిక్రూటమెంట్ జరగాల్సిన

2 లో

వ్యాపారాలు లేని పేర్ని నానికి ఇన్ని వేల కోట్లు ఎలా?

ఆర్యవైశ్యుల రాగం అందుకోవడం సిగ్గుచేటు'. అని రవీంద్ర విమర్శించారు. మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడిన మంత్రి.. వైసీపీ నేత పేర్ని నాని మీద తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దశాబ్దాలుగా వ్యాపారం చేసుకునే మా కుటుంబంపై నిందలేస్తే ఊరుకునేది లేదు.. బందరు ప్రజలకు అన్యాయం చేయాలని చూసినా, అభివృద్ధి అడ్డుకున్నా తగిన బుద్ధి చెబుతాం అంటూ మంత్రి రవీంద్ర వార్నింగ్ ఇచ్చారు. 'పేర్ని నాని రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి ప్రజల్ని, వ్యాపారుల్ని వేధించడమే పనిగా పెట్టుకున్నారు. కొనకళ్ల బుల్లయ్య, తాను కలిసి భూములు కొట్టేశామని చెప్పడానికి పేర్నినాని సిగ్గుపడాలి. నానీ.. దమ్ముంటే రా... రాజకీయంగా బందర్ కు నువ్వేం చేశావో. నేనేం చేశానో తేల్చుకుందాం. పిచ్చి పిచ్చిగా వాగి ప్రజల మధ్య విభేధాలు సృష్టించాలనుకుంటే బుద్ధి చెబుతాం.' అని కొల్లు రవీంద్ర హెచ్చరించారు.ఎలాంటి వ్యాపారాలు లేవని చెప్పుకునే పేర్ని నానికి ఇన్ని వేల కోట్ల ఆస్తులు ఎక్కడి నుండి వచ్చాయి..? అంటూ కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. ముడా భూముల్ని అక్రమంగా తవ్వేసి లక్షల ట్రిప్పుల మట్టి తరలించడం వాస్తవం కాదా..? వీటన్నింటి పై దమ్ముంటే చర్చకు రా.. లేదంటే సైలెంట్ గా ఉండు. అంటూ కొల్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా జి. ఈశ్వరయ్య

రాజా మీడియాతో మాట్లాడారు. 'నేడు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం విజయవాడలో నిర్వహించాం. నూతన రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జల ఈశ్వరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నాం. రామకృష్ణ దశాబ్దం పాటు కార్యదర్శిగా సేవలు అందించారు. ఎ.ఐ.వై.ఎఫ్ విద్యార్థి విభాగం నుంచి ఈశ్వరయ్య పని చేస్తున్నారు. కడప జిల్లాకు చెందిన ఈశ్వరయ్య ఎన్నో పోరాటాల్లో కీలకంగా వ్యవహరించారు. రామకృష్ణ, ఈశ్వరయ్యకు నా అభినందనలు. ప్రజల కోసం, ప్రజల పక్షాన మా పోరాటం కొనసాగుతుంది.' అని రాజా తెలిపారు.కడప జిల్లాకి చెందిన ఈశ్వరయ్య విద్యార్థి దశ నుంచి ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ , ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ రైతు సంఘం వంటి సంస్థల్లో కీలక పాత్రలు పోషించారు. ఏపీ విభజన తర్వాత సీపీఐ పార్టీలో ఈశ్వరయ్య అనేక ముఖ్య బాధ్యతలు నిర్వహించారు. ముప్పల నాగేశ్వరరావు వంటి పోటీదారులు మద్దతు తెలపడంతో ఈ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ ఎన్నిక ఏపీ సీపీఐలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సందర్భంగా ఈశ్వరయ్యకు సీపీఐ నేతలు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నారు.

త్వరలో పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్

అవసరం ఉందని చెప్పారు. గత ఐదు సంవత్సరాల పాలనలో రిక్రూట్‌మెంట్ చేయలేదన్నారు. 6 వేల ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం రిక్రూట్ చేసిందని.. త్వరలో పోస్టింగ్ ఇస్తామని వెల్లడించారు. అందరం కలిసి శాంతి భద్రతలను కాపాడుదామని పిలుపునిచ్చారు. పోలీస్ స్టేషన్‌లు, క్వార్టర్లు సరిగాలేవని.. పోలీస్ స్టేషన్‌ల అభివృద్ధిపై దృష్టిపెడతామని స్పష్టం చేశారు. పోలీసులు, వారి కుటుంబాలకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. అమరవీరుల త్యాగాలు మరువలేమని.. వారికి నివాళులు అర్పిస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మరోవైపు ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ డీఐజీ అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా ఎస్పీ శివ ప్రతాప్ కిషోర్ పాల్గొన్నారు. పోలీస్ స్థూపం వద్ద పోలీస్ అమరవీరులకు పోలీస్ అధికారులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో పోలీస్ శాఖ పాత్ర కీలకమన్నారు. దేశంలో 191 మంది పోలీసులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారని వెల్లడించారు. పోలీస్ అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ సంవత్సరం ఐదుగురు పోలీసులు అమరులయ్యారని ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్ వెల్లడించారు.

ప్రభుత్వ పాఠశాలకు కుర్చీలు వితరణ.!!

పెద్దవడుగూరు. (క్రైమ్ కౌంటర్ న్యూస్ సిరాము రిపోర్టర్)మండల కేంద్రంలోని వీరన్నపల్లి పాఠశాలలో నిర్వహించిన కళా ఉస్తవ్ మండల స్థాయి పోటీలు అక్టోబర్ 4న కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రెడ్డి కుర్చీలు కొరత తక్కువగా ఉందని అడగటంతో మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి మంగళవారం పది కుర్చీలు అందజేశారు ఈ సందర్భంగా మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు మంచి అలవాట్లు నేర్చుకొని తల్లి, తండ్రులు, గురువులు, పెద్దలను గౌరవించి ఉన్నత స్థితికి రావాలని కోరారు అనంతరం పాఠశాల ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న వాలీబాల్ కోర్టును ప్రారంభించారు పాఠశాలకు 10 కుర్చీలు ఇవ్వడం పట్ల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రెడ్డి పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి: బొల్లాపల్లి మండలం. బండ్లమోటు పోలీస్ స్టేషన్ లో నూతన %ూ×% గా నియమితులైన సయ్యద్ సమీర్ భాష ని మర్యాదపూర్వకంగా కలిసిన ఈపూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్. పట్రా లింగయ్య మరియు రావులాపురం కూటమి నాయకులు కలవడం జరిగింది

సత్తెనపల్లి నియోజకవర్గం నకరికల్లు మండలం చల్లగుండ్ల గ్రామం నందు సాగి కోటేశ్వరరావు గారి ప్రధమ వర్ధంతి కార్యక్రమానికి హాజరయ్యి.వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు
ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నా

దాదాపు మూడు దశాబ్దాల నుంచి దివ్వెల ఆర్య వైశ్య సంఘమునకు మరియు సమాజ సేవకు చేస్తున్న సేవలు వెలకట్టలేనివి

చౌట శ్రీనివాసరావు, ఆర్య వైశ్య సంఘము నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి..... పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ కళ్యాణ మండపంలో సోమవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ఇటీవల ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖకు ఉపాధ్యక్షులు గా ప్రమాణస్వీకారం చేసిన దివ్వెల శ్రీనివాసరావు ను పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు , ఆర్యవైశ్య చలివేంద్ర సంఘము మరియు వాసవి క్లబ్ మణికంఠ, సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో ఘనంగా

సత్కరించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే మంచి సేవా దృక్పథం కలిగిన నిగర్వి దివ్వెల శ్రీనివాసరావు అని అన్నారు.దివ్వెల సేవలను వామ్ (ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ) ద్వారా రెట్టింపు చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య చలివేంద్ర సంఘము కార్యవర్గం,వాసవి క్లబ్ మణికంఠ, సత్తెనపల్లి కమిటీ మరియు అనేకమంది ఆర్య వైశ్య పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

చీరాల శ్రీ విజయలక్ష్మి హై స్కూల్‌లో శక్తి బృందం అవగాహన కార్యక్రమం

చీరాల క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం :చీరాల టౌన్‌లోని శ్రీ విజయలక్ష్మి ఉన్నత పాఠశాలలో చీరాల శక్తి బృందం (%ాణ%) ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా శక్తి బృందం సభ్యులు విద్యార్థులకు శక్తి యాప్ ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా %+ుదీ,్రాజూూ% చట్టం, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా వినియోగం, మరియు ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ నంబర్లు 112, 118, 1091, 1098, 1930 వంటి అత్యవసర సేవల గురించి విద్యార్థులకు స్పష్టంగా వివరించారు.

విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పలు ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.
శక్తి బృందం సభ్యులు మహిళా భద్రత, పిల్లల రక్షణ, మరియు సామాజిక బాధ్యతలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని ప్రాముఖ్యతతో వివరించారు.
ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రతా అవగాహనతో పాటు సామాజిక బాధ్యతా భావం పెరిగిందని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి ముహూర్తం ఎప్పుడు?

ఏలూరు జిల్లాలో నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి ముహూర్తం కుదరలేదు. ప్రభుత్వ రాజముద్రతో ముద్రించినవి జిల్లా కేంద్రానికి వచ్చి మూడు నెలలు కావొస్తోంది. జిల్లాలో 80614 పట్టాదార్ పుస్తకాలు సిద్ధం చేశారు. అయితే ఇంకా ఆర్డీవోల నుంచే మండల కేంద్రాలకు చేరలేదని చెబుతున్నారు. పాస్ పుస్తకాలు ఎప్పుడిస్తారంటూ కాళ్లరిగేలా రైతులు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. భూములు అమ్మి కోవాలన్నా లేదా కొనుగోలు చేయడంతో పాటు పంట రుణాలు పొందేందుకు పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండడం తప్పనిసరి. వైసీపీ ప్రభుత్వంలో జగనన్న భూ హక్కు పత్రంగా ఆయన చిత్రపటంతో ముద్రించి పంపిణీ చేశారు. వీటి స్థానంలో 2024 ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, వాటి స్థానంలో కొత్తవి సిద్ధం చేసి అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీ నాటికి ఇస్తామని చెప్పినా ఆపై ఎటువంటి కదలిక లేకపోవడంతో రైతులు అయోమయంలో పడ్డారు.రైతులకు ప్రభుత్వ రాజముద్రతో భూ యాజమాన్య హక్కు పత్రాలను (పట్టాదారు పాస్ పుస్తకాలు) జారీ చేయడానికి ప్రభుత్వం చేపట్టిన కసరత్తులు పూర్తయ్యాయి. ప్రభుత్వం పాస్ పుస్తకాలను ఎంతో ఆకర్షణీయంగా తయారు చేసింది. జిల్లాలో మూడో విడత భూముల రీ సర్వేను ప్రభుత్వం చేపట్టింది. రెండు విడతల్లో చేపట్టిన సర్వేలు సమగ్రంగా పూర్తయ్యాయి. మార్పులు, చేర్పులు వెబ్ ల్యాండ్ డేటా ఆధారంగా కొత్త పట్టాదారు పుస్తకాలను ముద్రింప చేసింది. ఏలూరు డివిజన్‌లో 36,267..



జంగారెడ్డి గూడెం డివిజన్‌లో 42,674, సూజీవీడు డివిజన్లో 1,473 కలిపి మొత్తం 80,614 పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.కొత్త పుస్తకాల్లోనూ తప్పులు పునరావృతమై ఉండి ఉండవచ్చునని ప్రచారం సాగుతోంది. తప్పులు లేకుండా.. రైతులు ఇబ్బంది పడకుండా మార్పులు చేస్తున్నారా? అంటే యంత్రాంగం ఆవుననే సమాధానం చెబుతోంది. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా వీటిని రెండు విడతలుగా పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినా.. తేదీలు ఖరారు చేయకపోవడంతోనే వీటిని పంపిణీ చేయలేదని కలెక్టరేట్ వర్గాలు చెబుతున్నాయి.

పుల్లల చెరువు మండల పాస్టర్ ఫెలోషిప్ మీటింగ్

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి: పుల్లల చెరువు మండల పాస్టర్ ఫెలోషిప్ మీటింగ్ కొమరోలు గ్రామంలో పాస్టర్ కె ఇశ్రాయేలు ఆధ్వర్యంలో కొమరోలు చర్చిలో దేవుని మహిమార్థమై ఘనంగా జరిగినది కార్యక్రమంలో పాస్టర్లు పెద్దలు విశ్వాసులు పాల్గొని దేవునికి మహిమకరంగా ప్రార్థనలు జరిపారు

అమరవీరుల దినోత్సవం శావల్యాపురం

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి: అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని ౧ది. 2004 సంవత్సరంలో మావోయిస్టుల దాడిలో అమరుడైన గంట వారి పాలెం గ్రామం,శావల్యపురం మండలానికి చెందిన కానిస్టేబుల్ 283,యాతరసు వెంకట రవి కుమార్ చిన్నారి, విగ్రహానికి, వారి కుటుంబ సభ్యులతో కలిసి అమరవీరుల వారోత్సవం సందర్భంగా వినుకొండ రూరల్ సీఐ బ్రహ్మయ్య , శావల్యాపురం ఎస్ఐ మరియు పోలీసు సిబ్బంది ఘన నివాళులు అర్పించారు.

పేద బ్రాహ్మణులకు బియ్యం వితరణ ..

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి: – విశ్రాంత ఉపాధ్యాయులు, బ్రాహ్మణ పెద్దలు సి.హెచ్. రఘు మాస్టారు ఆధ్వర్యంలో విద్యానగర్ లోని వారి ఇంటి వద్ద నాలుగు పేద బ్రాహ్మణ కుటుంబములకు బియ్యం వితరణ జరిగినది. ఈ కార్యక్రమం నకు సహాయం అందించిన చింతలచెర్వు రఘు, సిహెచ్. సుబ్బారావు, అచ్యుతన మురళి క్రిష్ణ, ఎస్. మల్లికార్జున శాస్త్రి ల సహాయ సహకారములతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ గతంలో బ్రాహ్మణులు అపరకర్మములు చేసుకొనుటకు ప్రభుత్వచీఫ్ విప్ జీవి ఆంజనేయులు, మక్కెన మల్లికార్జున రావు లు అద్దె ప్రాతిపదికన ఎన్ఎస్పి వారి స్థలం ను బ్రాహ్మణ సేవాసమితి కి కేటాయించడం జరిగినది. కనుక ఆ స్థలాన్ని శాశ్వత ప్రాతి పదికన,బ్రాహ్మణులకు కేటాయించినచో నిర్మాణం చేసుకుంటామని కోరారు. ఈ కార్యక్రమంలో గాలి రమణారావు, చింతలపూడి భద్రయ్య, భువనగిరి సుబ్రహ్మణ్యం, గోగులపాటి మాధవరావు, భాగవతుల రవికుమార్, ధూళిపాళ్ళ నాగేశ్వరరావు,రవి కుమార్, అన్నాప్రగడ వెంకటేశ్వరరావు, గోపాలుని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

25న ఒంగోలులో భారీ జాబ్ మేళా

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 21 : ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన ఒంగోలులోని ఏకేవీకే డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ పీ రాజాబాబు తెలిపారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ నుంచి పీజీ వరకు ఉన్న అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివిధ కంపెనీల్లో వెయ్యికిపైగా ఉద్యోగ ఖాళీలు ఉన్నాయన్నారు. వేతనాలు రూ.11వేల నుంచి రూ.35వేల వరకు ఉండగా కొన్ని కంపెనీలు ప్రోత్సాహకాలు, ఇతర భత్యాలు కూడా అందిస్తాయని తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి జే రవితేజ పాల్గొన్నారు

ఈ దేశంలో పోలీసులు సేవ చిరస్మరణీయం...
అరుణ్ కుమార్ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు



కౌంటర్ కోటేశ్వరరావు గుంటూరు జిల్లా : పోలీసుల అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో గుంటూరు పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద సోమవారం నివాళులర్పించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్

ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశంలో భారత రాజ్యాంగం అనుసరించి పనిచేస్తున్న అన్ని శాఖల్లో కెల్లా ప్రధానంగా పోలీస్ శాఖ వారి సేవ చరస్మరణీయమని నిజంగా వారు తమ కుటుంబాలను సైతం పక్కనపెట్టి ఈ దేశంలో ప్రతి ప్రజానీకానికి అండగా భద్రతగా రక్షణ కల్పిస్తుంటే ప్రభుత్వాలు పోలీసు వ్యవస్థకు ఇస్తున్న హామీలను నెరవేర్చటంలో వైఫల్యం చెందాయని కనీసం ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా వారంలో ఒకరోజు పోలీసులకు సెలవు ప్రకటించాలని అలాగే నిజాయితీగా పనిచేసే అధికారుల కుటుంబాలకు ఉపయోగపడే ప్రయోజనాన్ని ప్రభుత్వమే చూడాలని దేశ సేవలో భాగంగా అమరులైన పోలీసు సమర వీరులకు మాల మహానాడు జాతీయ రాష్ట్ర కమిటీలు సగర్వంగా నివాళులర్పిస్తూ ఈరోజు రాజ్యాంగం లోని చట్టాలను కాపాడే బాధ్యత పోలీసు వ్యవస్థ తీసుకున్నది కాబట్టే ఇప్పటికే రాజ్యాంగంపై నమ్మకం ప్రజల్లో సన్నగిల్లలేదని అరుణ్ కుమార్ అన్నారు గుంటూరులోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన వారిలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్, రాష్ట్ర మహిళా కార్యదర్శి పిల్లి మేరీ, వినుకొండ నియోజకవర్గ అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు, సత్యం, ఆళ్ళ హరి తదితరులు ఉన్నారు

వైసీపీ నేత భూమనకు పోలీసుల నోటీసులు

తిరుపతి, అక్టోబర్ 21: వైసీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి తిరుపతి ఎస్వీ వర్సిటీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. శ్రీ వెంకటేశ్వర గో సంరక్షణశాలలో గోవుల మృతిపై భూమన చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ విషయంలోనే ఈ నెల 23న ఉదయం 11 గంటలకు విచారణ హాజరుకావాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. శ్రీ వెంకటేశ్వర గోశాలలోని అధికారుల నిర్లక్ష్యం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే పదుల సంఖ్యలో గోవులు అకాల మరణం చెందాయంటూ ఇటీవల భూమన కరుణాకర్ రెడ్డి విమర్శలు చేశారు. వాటికి సరైన సంరక్షణ, వైద్యం అందించడంలో సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. అయితే, భూమన చేసిన ఈ ఆరోపణలు రాజకీయంగా సంచలనం సృష్టించాయి. మరోవైపు ఆయన చేసిన ఆరోపణలను పలువురు ఖండించారు. ఈ నేపథ్యంలోనే కొందరు భూమనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలోనే చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని, సాక్ష్యాలు చూపాలంటూ భూమనకు నోటీసులు జారీ చేశారు. మరి పోలీసుల విచారణకు భూమన హాజరవుతారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది.

నానమ్మ వైద్యానికి సాయం కోరిన యువకుడికి ఊహించని షాక్..

శ్రీ సత్యసాయి జిల్లా, అక్టోబర్ 21: సైబర్ నేరగాళ్ల మోసానికి ఎంతో మంది తమ సొమ్మును పోగొట్టుకున్న ఘటనలు ఎన్నో చూశాం. వివిధ రకాలుగా వ్యక్తులకు ఫోన్‌లు చేసి వారిని నమ్మబలికి పెద్ద మొత్తంలో దోచేస్తారు కేటుగాళ్లు. సైబర్ నేరగాళ్ల విషయంలో అలర్ట్‌గా ఉండని పక్షంలో సర్వం కోల్పోవడం ఖాయం. సైబర్ నేరగాళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు అనేక సార్లు చెప్పినప్పటికీ కొందరు మాత్రం వారి మోసపు వలలో చిక్కుతూనే ఉంటారు. తాజాగా జిల్లాకు చెందిన ఓ యువకుడిని బురిడీ కొట్టించారు కేటుగాళ్లు.యూట్యూబర్, ఇన్ఫ్లుయెన్సర్ హర్షసాయి ఫౌండేషన్ పేరుతో ఆర్థిక సాయం అంటూ యువకుడిని మోసం చేశారు. హర్షసాయి ఫౌండేషన్ నుంచి సహాయం ఆశించి మోసపోయానని నల్లచెరువు మండలం గొల్లపల్లికి చెందిన భయ్యప్ప అనే యువకుడు వాపోయాడు. తన నాయనమ్మ అనారోగ్యంతో ఉండడంతో వైద్యం చేయించడానికి హర్షసాయి ఫౌండేషన్‌ను పేరుతో ఉన్న ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో మెసేజ్ చేశాడు యువకుడు. హర్షసాయి ఫౌండేషన్ నుంచి సహాయం పొందాలంటే మొదట కొంత మొత్తం డబ్బులు కట్టాలంటూ భయ్యప్ప నుంచి విడతల వారీగా 1,80,000 రూపాయలు దండుకున్నారు సైబర్ నేరగాళ్లు.నాయనమ్మ వైద్యం ఖర్చులకు సరిపడా 3,50,000 నగదు ఇస్తామని చెప్పి తన వద్ద డబ్బులు ఫోన్ పే చేయించుకున్నారని యువకుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఆర్థిక సహాయం చేయకపోగా తన దగ్గర తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే సైబర్ నేరగాళ్లు బెదిరిస్తున్నారని యువకుడు తెలిపాడు. హర్షసాయి ఫౌండేషన్‌కు చెందిన ప్రతినిధులుగా చెప్పుకుంటున్న మధుబాబు, సౌమ్య అనే ఇద్దరు వ్యక్తులు తనతో ఫోన్లో మాట్లాడి బెదిరింపులకు గురి చేస్తున్నారని చెప్పుకొచ్చాడు. హర్షసాయి ఫౌండేషన్ చేతిలో మోసపోయిన తనకు న్యాయం చేయాలంటూ సైబర్ క్రైం పోలీసులకు యువకుడు భయ్యప్ప ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి విషయాల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సైబర్ క్రైం పోలీసులు మరోసారి హెచ్చరించారు.

ఆ భూతం లేకపోవడంతో రెట్టింపు ఉత్సహంతో దీపావళి వేడుకలు..

అమరావతి, అక్టోబర్ 21: రాష్ట్రాన్ని ఐదేళ్లు పట్టి పీడించిన భూతం లేనందుకు నిన్న రాష్ట్ర ప్రజలు రెట్టింపు ఉత్సాహంతో దీపావళి జరుపుకున్నారని గురజాల ఎమ్మెల్యే, తెలుగుదేశం సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మారీష కుట్రలు ఎన్ని పన్నినా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఇక ఆగదనే నమ్మకం నిన్న ప్రజల్లో కనిపించిందన్నారు. తమ పార్టీకి, తమకు ఇక రాజకీయ భవిష్యత్తు లేదనే ఆందోళన వైసీపీ నేతల మాటల్లో కనిపిస్తోందని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలు అడ్డంగా నరికారు కాబట్టే 151నుంచి 11కు వచ్చారని గ్రహించాలని హితవుపలికారు. ఇంకా రఫా రపా అంటూ విర్రవీగితే వచ్చేసారి ఆ 11 కూడా మిగలవని హెచ్చరించారు. రాక్షసుల్లా ప్రవర్తించే వైసీపీ... రాజకీయ పార్టీని కాకుండా, ఓ దొంగల ముఠాని నడుపుతోందని విమర్శించారు. జగన్ కుట్రలను, వైసీపీని ప్రజలు 53 గ్రేడ్ సిమెంట్‌తో పాతరేసి మళ్లీ పైకి లేవకుండా చేశారంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ, జగన్ డీఎన్ఏలోనే విధ్వంసం అనే విషం ఉందన్నారు. ఏ శాస్త్రవేత్త, వైద్యుడు కూడా మందు కనిపెట్టని ఈ విషం వైద్యానికో, ఆపరేషన్‌లతోనో నయమయ్యేది కాదని.. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ప్రజలే వైద్యులు, శాస్త్రవేత్తలుగా మారి వైసీపీ అనే విషం మళ్లీ రాష్ట్రానికి రాకుండా చూడాలని కోరారు. గూగుల్ డేటా సెంటర్ వల్ల వైసీపీ నేతల బిడ్డలు కూడా బాగుపడతారని తెలిసి కూడా విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతల మద్యం కుంభకోణం అంశం నుంచి దృష్టి మళ్లించేందుకే లేని నకిలీ మద్యాన్ని సృష్టించేందుకు కుట్రపన్నారని ఫైర్ అయ్యారు. అధికారం కోసం, ధనదాహం కోసం తల్లి, చెల్లితో పాటు ఎవరి మధ్య అయినా చిచ్చు పెట్టేందుకు జగన్ వెనుకాడరని విమర్శలు గుప్పించారు. ఆంధ్రప్రదేశ్‌పైనా, అమరావతి పైనా విషం చిమ్మటం ఇకనైనా మానుకోకుంటే వైసీపీకి మళ్లీ చావుదెబ్బ తప్పదని యరపతినేని శ్రీనివాస్ వార్నింగ్ ఇచ్చారు.

సినిమా

చిరంజీవితో ఉన్న ఈ చంటోడిని గుర్తు పట్టారా?

పై ఫొటోలో మెగాస్టార్ చిరంజీవితో ఉన్న ఈ చంటోడిని గుర్తు పట్టారా? చూస్తుంటే ఇదొక ఫొటో ఫ్రేమ్ లా కనిపిస్తోంది. ప్రస్తుతం తెలుగు సినిమాలు, వెబ్ సిరీస్ లు, సీరియల్స్ , టీవీ షోల్లో నటిస్తోన్న ఓ ప్రముఖ నటుడి సోషల్ మీడియా అకౌంట్ లో ఈ ఫొటో దర్శనమిచ్చింది. మరి ఈ ఫొటోలో చిరంజీవి పక్కన ఉన్నదెవరో కనిపెట్టారా? అతను ఇప్పుడు తెలుగు సినిమా ఇండస్ట్రీలో బాగా ఫేమస్. వెండితెరతో పాటు బుల్లితెరను ఏలుస్తున్నాడు. హీరోగా, విలన్ గా, సహాయక నటుడిగా, యాంకర్ గా.. ఇలా మల్టీ ట్యాలెంట్ చూపిస్తున్నాడు. ముఖ్యంగా బుల్లితెరపై ఈ నటుడికి ఓ రేంజ్ లో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. చాలా మంది సీరియల్స్ నుంచి సినిమాల్లోకి వెళతారు.. కానీ ఇతను చాలా డిఫరెంట్. చైల్డ్ ఆర్టిస్టుగా చిన్నతనంలోనే సినిమా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చాడు. నందమూరి బాలకృష్ణ, సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాల్లో బాలనటుడిగా నటించాడు. చిన్నప్పుడే తన నటనతో అందరినీ మెప్పించాడు. తన నటనా ప్రతిభకు ఏకంగా నంది పురస్కారం కూడా అందుకున్నాడు. అది కూడా దివంగత సీఎం వైఎస్సార్ చేతుల మీదుగా.. ఆ తర్వాత హీరోగానూ ఎంట్రీ ఇచ్చాడు. పలు సినిమాల్లో కథానాయకుడిగా నటించాడు. అయితే ఎందుకోగానీ వర్కవుట్ అవ్వలేదు.దీంతో నిరాశపడకుండా బుల్లితెరకు వచ్చేశాడు. అంతే ఒకే ఒక్క సీరియల్ ఈ నటుడి జీవితాన్ని మార్చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఇంటిల్లి పాదికి దగ్గర చేసింది. ప్రస్తుతం సీరియల్స్ తో పాటు, టీవీ షోలతో బిజీగా ఉంటోన్న అతను మరెవరో కాదు బ్రహ్మముడి ఫేమ్ మానస్ నాగుల పల్లి.చైల్డ్ ఆర్టిస్టుగా బాలయ్య నరసింహనాయుడు, మహేష్ బాబు అర్జున్, రవితేజ వీడే సినిమాల్లో నటించాడు మానస్. ఏడో తరగతిలోనే ఓ సినిమాకు బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్ గా నంది అవార్డు కూడా తీసుకున్నాను. ఇక ఆ తర్వాత హీరోగా పలు సినిమాల్లో నటించాడు. ఝలక్, గ్రీన్ సిగ్నల్, కాయ్ రాజా కాయ్, గోలీ సోడా, ప్రేమికుడు, క్షీరసాగర మథనం సినిమాలతో అలరించాడు. ఆ తర్వాత బిగ్‌బాస్ తెలుగు 5వ సీజన్‌లో పాల్గొని గ్రాండ్ ఫినాలే వరకు చేరుకున్నాడు. ఈ షో నుంచి బయటకు రాగానే కోయిలమ్మ, బ్రహ్మముడి సీరియల్స్ తో బుల్లితెర హీరోగా బోలెడంత మంది అభిమానులను సొంతం చేసుకున్నాడు. ఇప్పుడు పలు సీరియల్స్ తో పాటు జబర్దస్త్ షోకు యాంకర్ గానూ వ్యవహరిస్తున్నాడు.

ఈ పండు పోషకాల నిధి.. రాత్రంతా నానబెట్టి తింటే ఆ సమస్యలు రమ్మన్నా రావండోయ్..

అత్తిపండ్లు (అంజీర్)లో అనేకపోషకాలు దాగున్నాయి.. అంజీర్ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ప్రోటీన్, ఫైబర్, కాల్షియం, పొటాషియం, ఇనుము, రాగి అనేవి అంజీర్‌లో లభించే కొన్ని స్థూల.. సూక్ష్మపోషకాలు. ఇది శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుందని డైటీషియన్లు చెబుతున్నారు.

ఉదయం ఖాళీ కడుపుతో రాత్రిపూట నీటిలో నానబెట్టిన అంజీర్ పండ్లను తినడం వల్ల బరువు తగ్గుతారు. అంజీర్ పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి.. కాబట్టి అవి బరువు తగ్గడానికి సహాయపడతాయి.

ఐరన్ (ఇనుము) లోపంతో బాధపడేవారు అంజీర్ పండ్లను తినాలి.. ఎందుకంటే అవి హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతాయి. అంజీర్ పండ్లను తినడం ద్వారా, మీరు అనేక వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చు.

అంజీర్ పండ్లు తినడం వల్ల మీ ముఖం ప్రకాశవంతంగా మారుతుంది. కాబట్టి మీరు రెగ్యులర్ గా అంజీర్ పండ్లు తినవచ్చు.. తద్వారా చర్మం ప్రకాశవంతంగా మారుతుంది.

అత్తి వండ్లలోని ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. షుగర్ కూడా కంట్రోల్ ఉంటుంది..

అంజీర్ పండ్లు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.. అధిక ఫైబర్ ఉండటం వల్ల మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి.

అంతేకాకుండా శరీర రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. పలు సమస్యలతో పోరాడటంలో సహాయపడుతుంది.

అంజీర్ లోని పోషకాలు గుండె ఆరోగ్యం మెరుగుపడేందుకు సహాయపడతాయి.. ఎముకల ఆరోగ్యం కూడా బలోపేతం అవుతుంది.

ఎలా తీసుకోవాలి..

ప్రతి రోజూ ఉదయాన్నే నానబెట్టిన ఒక అంజీర్ పండు తినడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుందని డైటిషీయన్లు చెబుతున్నారు.

అంతేకాకుండా.. కావాలంటే.. రాత్రిపూట పాలతో కలిపి తీసుకోవచ్చు.. ఎలా తిన్నా.. డబుల్ ప్రయోజనాలను పొందవచ్చు..

ఆరోగ్యానికి ఏది మంచిది? ఇలా తెలుసుకోండి!

మాంసాహారం తినడంలో రకరకాల అనుమానాలు. ఒకళ్లు చికెన్ మంచిదంటే.. ఇంకొకళ్లు 'కాదు మటన్ మంచిదం'టారు. చికెన్ బెస్ట్ ప్రొటీన్ ఫుడ్ అని కొందరంటే.. మటన్.. ప్రొటీన్, ఫ్యాట్ బ్యాలెన్స్ ఫుడ్ అని మరికొందరంటారు. అసలు ఈ రెండిటి కంటే చేపలు, రొయ్యలు మేలంటారు ఇంకొందరు. మాంసాహారంపై ఇలా రకరకాల వాదనలు జరుగుతుంటే.. ఇప్పుడు కొత్తగా "మాంసం ఏదైనా.. ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు సైంటిస్టులు. ఏ మాంసమైనా కొలెస్ట్రాల్‌ను పెంచేదే కాబట్టి దానివల్ల గుండె పోటు, గుండె జబ్బులొచ్చే ప్రమాదం ఉందని చెప్తున్నారు.

చికెన్ %జం% రెడ్ మీట్

చికెన్‌లో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. మటన్‌లో ప్రొటీన్‌తో పాటు ఫ్యాట్స్ కూడా ఉంటాయి. కొవ్వు తినకూడదు, కొలెస్ట్రాల్ పెరుగుతుంది అనుకునే వాళ్లు మటన్‌కి బదులు చికెన్‌ను ఎంచుకుంటారు. అయితే కొలెస్ట్రాల్‌తో సంబంధం లేని వాళ్లు మాత్రం మటన్‌ని ఎక్కువగా ఇష్టపడుతుంటారు. ఇక ఈ రెండు ఆరోగ్యానికి అంత మంచివికావనుకునే వాళ్లు చేపలు, రొయ్యలు తింటుంటారు. అసలు ఈ మూడిట్లో ఏది మంచిది. ఏది చెడు కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది అని తెలుసుకునేందుకు 'అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ సంస్థ' ఓ రీసెర్చ్ చేసింది. ఇప్పటి వరకు కొలెస్ట్రాల్‌ను పెంచే మాంసాహారం రెడ్ మీట్ ఒక్కటే అనుకునే వాళ్లు.. కానీ ఈ రీసెర్చ్ ఆ ఆలోచనని పూర్తిగా మార్చేసింది. రెడ్ మీట్, వైట్ మీట్ రెండూ కార్డియోవ్యాస్కులర్ డిసీజెస్‌కు కారణమవుతాయని తేల్చింది. మాంసం ఏదైనా కొలెస్ట్రాల్ మీద ఒకే రకమైన ప్రభావాన్ని చూపుతుదట.

ఎల్‌డీఎల్‌తో ప్రమాదం

నిత్యం మనం తినే ఆహారాల వల్ల మన శరీరంలో కొవ్వు పేరుకుపోతుందని అందరికీ తెలిసిందే. అందులో చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్), మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) అని రెండు ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ మన శరీరానికి మేలు చేస్తే, చెడు కొలెస్ట్రాల్ మాత్రం మనకు చేటు చేస్తుంది. పలు అనారోగ్య సమస్యలను తెచ్చి పెడుతుంది. ముఖ్యంగా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పేరుకుపోతే గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువ. బరువు కూడా పెరుగుతారు. అయితే ఈ రకమైన 'లో శాచ్యురేటెడ్ ఫ్యాట్స్' రెడ్ మీట్, వైట్ మీట్ రెండింటిలో ఉంటుందని సైంటిస్టులు చెప్తున్నారు.

20 బంతుల చితక్కొట్టుడు.. 14 సిక్సర్లు, 4 ఫోర్లు బాదిన టీమిండియా ప్లేయర్..

టీ20 క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు సాహిల్ చౌహాన్ అనే ఆటగాడి పేరిట ఉంది. సైప్రస్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో ఎస్టోనియా తరఫున ఆడిన సాహిల్ కేవలం 27 బంతుల్లోనే సెంచరీ చేసి ప్రపంచ రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇదే అత్యంత వేగవంతమైన సెంచరీ. అయితే, ఓ టీమిండియా మాజీ ఆటగాడు కేవలం 20 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసిన సంగతి చాలామంది తెలియదు. ఇది అంతర్జాతీయ క్రికెట్‌లో జరగలేదు. ఇది ప్రతిష్టాత్మక క్లబ్ మ్యాచ్‌లో జరిగింది. ఇంతటి విస్ఫోటక సెంచరీ సాధించిన బ్యాట్స్‌మెన్ మరెవరో కాదు వృద్ధిమాన్ సాహా. 2018లో క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్(%జూదీ%) నిర్వహించిన %ఒ%20 టోర్నమెంట్‌లో వృద్ధిమాన్ సాహా కేవలం 20 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో బెంగాల్ నాగ్‌పూర్ రైల్వేస్, మోహన్ బగన్ క్రికెట్ క్లబ్ జట్లు తలబడ్డాయి. మోహన్ బగన్ క్రికెట్ క్లబ్ తరపున ఓపెనర్‌గా బరిలోకి దిగిన వృద్ధిమాన్ సాహా అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచాడు. అంతేకాదు ఒకే ఓవర్‌లో 6 సిక్సర్లు కొట్టి కేవలం 20 బంతుల్లోనే తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు.

తొలి బంతి నుంచే అద్భుతమైన బ్యాటింగ్ కనబరిచిన వృద్ధిమాన్ సాహా.. ఈ మ్యాచ్‌లో 14 సిక్సర్లు, 4 ఫోర్లు బాదాడు. దీని ద్వారా అతను 20 బంతుల్లో 102 పరుగులు సాధించాడు. వృద్ధిమాన్ సాహా చేసిన ఈ అద్భుతమైన సెంచరీ సహాయంతో, మోహన్ బగన్ క్రికెట్ క్లబ్ జట్టు బెంగాల్ నాగ్‌పూర్ రైల్వేస్ నిర్దేశించిన 152 పరుగుల లక్ష్యాన్ని కేవలం 7 ఓవర్లలోనే ఛేదించి 10 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని సాధించింది. 7 సంవత్సరాల క్రితం వృద్ధిమాన్ సాహా చేసిన ఈ పేలుడు సెంచరీ దేశీయ గడ్డపై ఇప్పటివరకు సాధించిన వేగవంతమైన సెంచరీగా రికార్డుల్లోకి ఎక్కింది.

సాహా కెరీర్ విషయానికొస్తే.. 2010లో టీమ్ ఇండియా తరఫున అరంగేట్రం చేసిన వృద్ధిమాన్ సాహా 40 టెస్ట్ మ్యాచ్‌ల్లో ఆడాడు. ఈ సమయంలో అతడు 56 ఇన్నింగ్స్‌లు ఆడి 3 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలతో మొత్తం 1353 పరుగులు సాధించాడు. అదేవిధంగా, భారత్ తరపున 9 వన్డేలలోనూ వికెట్ కీపర్‌గా ఆడిన సాహా కేవలం 41 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అందువల్ల, 2014 తర్వాత అతనికి భారత వన్డే జట్టులో అవకాశం రాలేదు. ఈ సంవత్సరం ప్రారంభంలో అన్ని రకాల ఫార్మాట్లకు వీడ్కోలు పలికాడు వృద్ధిమాన్ సాహా. ఇప్పుడు బెంగాల్ అండర్-23 జట్టు కోచ్‌గా కొత్త ఇన్నింగ్స్‌ను స్టార్ట్ చేశాడు.

గాయంతో టీమిండియాకు దూరం..

దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ సిరీస్‌కు ముందు రిషబ్ పంత్‌కు ఓ గుడ్ న్యూస్ వచ్చింది. ఆయన కెప్టెన్‌గా నియమితులవ్వడం గమనార్హం. దక్షిణాఫ్రికాతో జరిగే రెండు మ్యాచ్‌లలో ఇండియా ఏ జట్టుకు నాయకత్వం వహించేందుక సిద్ధమయ్యాడు. భారత జట్టు దక్షిణాఫ్రికా పర్యటన వచ్చే నెలలో ప్రారంభమవుతుంది. ఈ దక్షిణాఫ్రికా పర్యటన టెస్ట్ సిరీస్‌తో ప్రారంభమవుతుంది. ఇందులో మొదటి మ్యాచ్ నవంబర్ 14న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతుంది. భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య రెండు టెస్ట్‌ల సిరీస్ కోల్‌కతాలో జరుగుతుంది.దక్షిణాఫ్రికాతో జరిగిన ఈ 2 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా పంత్..భారత పర్యటనలో టెస్ట్ సిరీస్ ప్రారంభానికి ముందు, దక్షిణాఫ్రికా ఇండియా ఏతో రెండు నాలుగు రోజుల మ్యాచ్‌లు కూడా ఆడుతుంది. రిషబ్ పంత్ ఈ రెండు మ్యాచ్‌లలో ఆడటమే కాకుండా జట్టుకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించనున్నాడు. అయితే, ఇండియా ఏ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య జరిగే రెండు నాలుగు రోజుల మ్యాచ్‌ల షెడ్యూల్ ఇంకా విడుదల కాలేదు.

గాయం తర్వాత రీఎంట్రీకి రెడీ..గాయం కారణంగా రిషబ్ పంత్ ప్రస్తుతం టీం ఇండియాకు దూరంగా ఉన్నాడు. ఇంగ్లాండ్ పర్యటనలో అతని కాలికి గాయం అయింది. ఆ గాయం నుంచి కోలుకున్న పంత్ తిరిగి మైదానంలోకి రావడానికి సిద్ధంగా ఉన్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ సిరీస్‌లో పంత్ తిరిగి వస్తాడని భావిస్తున్నారు. అందుకే బీసీసీఐ మ్యాచ్ ప్రాక్టీస్ కోసం అతన్ని ఇండియా ఏ జట్టులో చేర్చడమే కాకుండా, అతనికి ఆదేశాన్ని కూడా ఇచ్చింది.దక్షిణాఫ్రికా భారత పర్యటన షెడ్యూల్..

భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా పూర్తి స్థాయి సిరీస్‌లో తలపడతాయి. అంటే ఇందులో టెస్ట్ సిరీస్ మాత్రమే కాకుండా వన్డే, టీ20ఐ సిరీస్‌లు కూడా ఉంటాయి. పూర్తి షెడ్యూల్ విడుదలైంది. కోల్‌కతాలో నవంబర్ 18న తొలి టెస్ట్ ముగిసిన తర్వాత, రెండవ టెస్ట్ నవంబర్ 22 నుంచి గౌహతిలో జరుగుతుంది. రెండు టెస్ట్‌ల సిరీస్ తర్వాత మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరుగుతుంది. ఇది నవంబర్ 30, డిసెంబర్ 3, డిసెంబర్ 6 తేదీలలో జరుగుతుంది. మొదటి వన్డే రాంచీలో, రెండవ వన్డే రాయ్‌పూర్‌లో, మూడవ వన్డే విశాఖపట్నంలో జరుగుతుంది.పర్యటన ముగింపులో, దక్షిణాఫ్రికా 5 మ్యాచ్‌ల టీ20ఐ సిరీస్‌ను ఆడుతుంది. ఇందులో మొదటి మ్యాచ్ డిసెంబర్ 9న కటక్‌లో, డిసెంబర్ 11న చండీగఢ్‌లో, డిసెంబర్ 14న ధర్మశాలలో, డిసెంబర్ 17న లక్నోలో, డిసెంబర్ 19న అహ్మదాబాద్‌లో జరుగుతుంది.

Printed by katikala Vara Prasad. Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.